ప్లాస్టిక్ భూతం

- వినియోగంలో అమెరికాదే తొలిస్థానం
- మూడో స్థానంలో భారత్
- 9.3 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉద్గారం
- హెచ్చరిస్తున్న పర్యావరణ నిపుణులు, మేధావులు

న్యూఢిల్లీ : ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న కాలుష్యాల్లో ప్లాస్టిక్ భూతం ఒకటి. రోజురోజుకూ దీని ఉత్పత్తి, వినియోగం పెరిగిపోతున్నది. ప్రభుత్వాల నుంచి నియంత్రణ కరువైంది. దీంతో ప్లాస్టిక్ వ్యర్థాలు ప్రకృతిని నాశనం చేస్తున్నాయి. వినియోగంలో అగ్రస్థానంలో ఉన్న అమెరికా ప్లాస్టిక్ నియంత్రణకు అడ్డం పడుతోంది. పర్యావరణ ఒప్పందాల నుంచి ఏకపక్షంగా వైదొలిగి ప్రపంచానికే నష్టం కలగజేస్తోంది. ప్లాస్టిక్ వ్యర్థాల విడుదల, ప్లాస్టిక్ వినియోగం.. భారత్‌లోనూ అధికంగా ఉండటంపై పర్యావరణవేత్తలు, మేధావులు హెచ్చరిస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలనీ, దీనిపై ప్రభుత్వాలు కఠినమైన విధానాలను రూపొందించాలని సూచిస్తున్నారు.

టాప్-10 దేశాలు ఇవే..!

ప్రపంచవ్యాప్తంగా 50,702 మున్సిపాలిటీల నుంచి సేకరించిన 2020 డేటా ఆధారంగా సైన్స్ జర్నల్ నేచర్‌లో ప్రచురించిన సెప్టెంబర్ 2024 అధ్యయనం ప్రకారం భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్లాస్టిక్ ఉద్గారిణిగా ఉంది. దీని ప్రకారం.. వార్షిక ప్రపంచ ప్లాస్టిక్ వ్యర్థ ఉద్గారాలలో 52.1 మిలియన్ టన్ (ఎంటి)కి గానూ భారత్ 9.3 ఎంటి (20 శాతం) వాటాను కలిగి ఉన్నది. ఆ తర్వాతి స్థానాల్లో నైజీరియా (3.5 ఎంటి), ఇండోనేషియా (3.4 ఎంటి), చైనా (2.8 ఎంటి), పాకిస్తాన్ (2.6 ఎంటి), బంగ్లాదేశ్ (1.7 ఎంటి), రష్యా (1.7 ఎంటి), బ్రెజిల్ (1.4 ఎంటి), థాయ్‌లాండ్ (1 ఎంటి), కాంగో (1 ఎంటి)లు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

మన దేశంలో...

ఢిల్లీ-హర్యానా సరిహద్దులోని టిక్రి కలాన్ వద్ద ఉన్న 250 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ప్లాస్టిక్ బజార్‌లో.. ప్లాస్టిక్ స్క్రాప్‌లతో నింపబడి ఉన్న తెల్లటి పిపి రఫియా సంచుల ఎత్తైన దిబ్బలున్నాయి. భారత్‌లోని ప్రతి జిల్లా నుంచీ ప్లాస్టిక్ వ్యర్థాలు ఇక్కడకు వస్తాయని పివిసి, ప్లాస్టిక్ వ్యర్థ డీలర్ల సంఘం కార్యాలయ కార్యదర్శి విజయ్ వర్మ చెప్పారు. 10-15 టన్నుల సామర్థ్యం కలిగిన 30 నుంచి 50 ట్రక్కుల నిండా ప్లాస్టిక్ వ్యర్థాలు ప్రతి రోజూ వస్తాయని శర్మ తెలిపారు. ఈ ప్లాస్టిక్ వ్యర్థాల గణాంకాలు చెప్పినదాని కంటే ఎక్కువే ఉంటాయనీ, రోజుకు 200-250 ట్రక్కులు వస్తాయని కొందరు వ్యాపారులు చెప్తున్నారు. దీన్ని బట్టి టిక్రీ కలాన్ వద్ద భారీ అనధికారిక మార్కెట్ నడుస్తున్నదని తెలుస్తున్నది.

దేశవ్యాప్తంగా 23 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల (యుటిలు) నుంచి కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సిసిపిబి) 2022 విశ్లేషణలో.. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్వైర్‌మెంట్ (సీఎస్ఈ) భారత్‌లో 12 శాతం ప్లాస్టిక్ మాత్రమే రీసైకిల్ చేయబడుతుందని, దానిలో 20 శాతం కాలిపోతుందనీ, 70 శాతం గణనీయమైన స్థాయిలో లెక్కించబడలేదని వివరించింది.

సింహభాగం ప్లాస్టిక్ లెక్కల్లోకి రావటం లేదు

భారత్‌లో 5.8 ఎంటి ప్లాస్టిక్ బహిరంగంగా కాల్చబడుతున్నది. ఇది విషవాయువుల విడుదలకు కారణమవుతున్నది. 3.5 ఎంటి ప్లాస్టిక్ పర్యావరణంలోకి విడుదలై, అది చివరగా మహాసముద్రాల్లో కలుస్తున్నది. భారత్‌లో ఉత్పత్తి అయ్యే మొత్తం ప్లాస్టిక్ వ్యర్థాలు 27.8 ఎంటిలు అని కొందరు విశ్లేషకులు చెప్తున్నారు. 2022లో సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్వైర్‌మెంట్ నిర్వహించిన అధ్యయనం ప్రకారం భారత్‌లో ప్లాస్టిక్ వ్యర్థాల భూతం భయపెట్టిస్తున్నది. ఇక్కడ 12.3 శాతం ప్లాస్టిక్ రీసైకిల్ అవుతున్నది. 19.8 శాతం కాల్చబడుతున్నది. 67.9 శాతం లెక్కల్లోకి రావటం లేదు.

లోక్‌సభలో భారత ప్రభుత్వం తెలిపిన సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (సిపిసిబి) సమాచారం ప్రకారం.. 2019 ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో ప్లాస్టిక్ వ్యర్థాల ఉత్పత్తి 3.36 ఎంటిలుగా ఉన్నది. ఆ తర్వాత 2020లో 3.47 ఎంటిలు, 2021లో 4.13 ఎంటిలు, 2022లో 3.9 ఎంటిలు,2023లో 4.34 ఎంటిలుగా ఉన్నది. భారత్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలను విడుదల చేసే రాష్ట్రాల్లో ఏడాదికి 0.782 ఎంటిలతో తమిళనాడు టాప్‌లో ఉన్నది. ఆ తర్వాతి స్థానాల్లో తెలంగాణ (0.528 ఎంటి), ఢిల్లీ (0.403 ఎంటి), మహారాష్ట్ర (0.395 ఎంటి), కర్ణాటక (0.360 ఎంటి)లు ఉన్నాయి. తక్కువ ప్లాస్టిక్ వ్యర్థాలను విడుదల చేసే రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో సిక్కిం ఏడాదికి కేవలం 84.64 టన్నుల వాటాతో ముందు వరుసలో ఉన్నది. ఆ తర్వాతి స్థానాల్లో నాగాలాండ్ (342.89 టన్నులు), త్రిపుర (347.3 టన్నులు), అండమాన్ అండ్ నికోబార్ ఐలాండ్ (744 టన్నులు), లఢక్ (860.5 టన్నులు) ఉన్నాయి.

జిడిపిలో ప్లాస్టిక్ పరిశ్రమ వాటా 1.4 శాతం

2023 ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో రూ.3.5 లక్షల కోట్లుగా అంచనా వేయబడిన ప్లాస్టిక్ పరిశ్రమ.. 2028 ఆర్థిక సంవత్సరంలో రూ.10 లక్షల కోట్లకు చేరవచ్చని అంచనా. ఇది 30 వేల ప్రాసెసింగ్ యూనిట్లకు నిలయంగా ఉన్నది. వాటిలో ఎక్కువ భాగం సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలే కావటం గమనార్హం. ఇవి 40 లక్షల మందికి పైగా ప్రజలకు ఉపాధి కల్పిస్తున్నాయి. జిడిపిలో 1.4 శాతం వాటాను కలిగి ఉన్నాయి. 2025 ఆర్థిక సంవత్సరంలో భారత్ సుమారు 1.07 లక్షల కోట్ల విలువైన ప్లాస్టిక్‌లను ఎగుమతి చేసిందని ప్లాస్టిక్స్ ఎక్స్‌పోర్ట్స్ ప్రమోషన్ కౌన్సిల్ తెలిపింది.

తలసరి ప్లాస్టిక్ వినియోగం 13 కేజీలు

ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ వినియోగంలో భారత్ మూడో స్థానంలో ఉన్నది. అమెరికా మొదటి స్థానంలో ఉన్నది. తలసరి ప్లాస్టిక్ వినియోగం 13కిలోలుగా ఉన్నది. ఇది ప్రపంచ సగటు 30 కిలోలతో పోలిస్తే తక్కువే అయినా.. ప్రమాదకరమేనని అంటున్నారు. భారత్.. ఒక వ్యక్తికి ఒక రోజుకు 0.054 కేజీల ప్లాస్టిక్ వ్యర్థాలను విడుదల చేస్తున్నది. ఇది ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, నియంత్రణలో భారత అసమర్థతను బహిర్గతం చేస్తున్నది.

ప్లాస్టిక్ ప్రమాదకరం

ప్లాస్టిక్ ఇతర పదార్థాలు, వస్తువులలాగా అంత త్వరగా భూమిలోనో, నీటిలోనో కలిసిపోదు. ఇది నశించాలంటే చాలా ఏళ్ల సమయం పడుతుంది. కాలక్రమేణా, ఇది సూక్ష్మ, నానో-పరిమాణ కణాలుగా విడిపోతుంది. ఇవి నేల, గాలి, నీరు, కూరగాయలు వంటి ఆహార పదార్థాల్లోకి చొచ్చుకుపోయి.. మానవులు, జంతువులలో ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి. గుండె, మెదడు, జీర్ణ వ్యవస్థ, రక్త ప్రవాహం.. ఇలా మానవుడి శరీరం ఉండే కీలక అవయవాలు, జరిగే పనులపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. ఇక జంతువులైతే.. తెలియక తరచుగా ప్లాస్టిక్‌ను తింటుంటాయి. ఇవి కాస్తా.. ఆ పశువుల ప్రాణాలను హరించివేస్తాయి. ఇక పరిశ్రమల నుంచి విడుదలయ్యే ప్లాస్టిక్ వ్యర్థాలు చెరువులు, కుంటలు, నదులు, సముద్రాలను కలుషితం చేసి, అక్కడి జీవరాశికి ప్రమాదకరంగా మారుతున్నాయి.

చట్టబద్ధమైన ఒప్పందం వాయిదా

ప్లాస్టిక్ వ్యర్థాల సంక్షోభ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని.. 2022లో 175 ఐక్య రాజ్యసమితి సభ్య దేశాలు ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టటానికి మొట్టమొదటి చట్టబద్ధమైన ఒప్పందాన్ని రూపొందించటానికి అంగీకరించాయి. గతేడాది కొరియాలోని బుసాన్‌లో జరిగిన చర్చల సందర్భంగా.. ప్లాస్టిక్ ఉత్పత్తిని మూసివేయటం వంటి వివిధ అంశాలపై విభేదాల కారణంగా అది కార్యరూపం దాల్చలేదు. చమురు, పెట్రోకెమికల్ ఉత్పత్తి చేసే దేశాల నుంచి తీవ్ర వ్యతిరేకతే దీనికి కారణమైంది. తదుపరి చర్చలు ఆగస్టు 4 నుంచి 14 వరకు జెనీవాలో జరగనున్నాయి.

జస్టిస్ వర్మవి కట్టుకథలు

- ఆయన వాదనలో పస లేదు
- నిర్ధారించిన సుప్రీంకోర్టు కమిటీ

న్యూఢిల్లీ : జస్టిస్ వర్మపై వచ్చిన ఆరోపణలను విచారించిన త్రిసభ్య కమిటీ ఆయన వాదనలను నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. ముఖ్యంగా వర్మ రెండు వాదనలను కమిటీ ముందు వినిపించారు. తన ఇంటిలోని సామగ్రి గదిలో ఎవరో నగదును ఉంచి ఉంటారని, తనను కేసులో ఇరికించేందుకు సామగ్రి గదికి నిప్పు పెట్టారని ఆయన చెప్పుకొచ్చారు. అయితే సుప్రీంకోర్టు నియమించిన కమిటీ ఈ వాదనలతో ఏకీభవించలేదు. ఆయనను అభిశంసించాలని సిఫార్సు చేసింది. సామగ్రి గదిలోకి ఎవరైనా వెళ్లే అవకాశం ఉన్నదని, కాబట్టి తాను లేని సమయంలో ఎవరో ఆ గదిలో డబ్బు పెట్టి ఉంటారని జస్టిస్ వర్మ తనకు మద్దతుగా చెప్పారు. అయితే కమిటీ తన 64 పేజీల నివేదికలో దీనిని తోసిపుచ్చింది. స్టోర్‌రూములోకి వెళ్లాలంటే జస్టిస్ వర్మ అనుమతి తప్పనిసరి అని, ఆ గది ఆయన నియంత్రణలోనే ఉన్నదని తేల్చింది.

ఎవరో వచ్చి కరెన్సీ ఎలా పెడతారు?

కమిటీ నివేదిక నేపథ్యంలో జస్టిస్ వర్మను పదవి నుండి తప్పించడం లాంఛనమేనని తేలిపోయింది. ఈ నెల 21న ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో జస్టిస్ వర్మ అభిశంసనకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభిస్తారు. తనపై కుట్ర జరిగిందని జస్టిస్ వర్మ ఎంతగా వాదించినా కమిటీ పట్టించుకోలేదు. ప్రమాదం జరిగిన తుగ్లక్ క్రీసెంట్ బంగళా వర్మ అధీనంలోనే ఉన్నదని కమిటీ తన నివేదికలో తెలియజేసింది. జస్టిస్ వర్మ కుటుంబ సభ్యుల అనుమతి లేకుండా ఎవరూ ఆ బంగళాలో ప్రవేశించలేరంటూ సెక్యూరిటీ సిబ్బంది ఇచ్చిన స్టేట్‌మెంటును ప్రస్తావించింది. సిట్టింగ్ జడ్జి నివాసంలోని సామగ్రి గదికి ఎవరో వచ్చి కరెన్సీని పెట్టడం అసంభవం. బంగళా గేటు వద్ద నిరంతరం ఐదుగురు గార్డులు, ఓ పీఎస్ఓ ఉంటారు. పైగా ఆ ఇంటిలో అనేక మంది పాత, నమ్మకస్తులైన సేవకులు కూడా ఉన్నారు. ఆ ప్రాంగణంలో వారి కోసం ఆరు క్వార్టర్లు ఉన్నాయి' అని వివరించింది.

బదిలీకి కారణం కూడా అడగలేదు

సామగ్రి గదికి ఎవరో ఉద్దేశపూర్వకంగానే నిప్పు పెట్టారంటూ జస్టిస్ వర్మ చేసిన వాదనను కూడా కమిటీ పట్టించుకోలేదు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని జస్టిస్ వర్మ తొలుత చెప్పారని గుర్తు చేసింది. పైగా ప్రమాదంపై ఆయన పోలీసులకు ఫిర్యాదు కూడా చేయలేదని తెలిపింది. 'అలహాబాద్ హైకోర్టుకు తనను బదిలీ చేస్తే జస్టిస్ వర్మ నిరాకరించలేదు. వెంటనే అంగీకారం తెలిపారు.

మామూలు పరిస్థితులలో అయితే కుటుంబ సభ్యులను సంప్రదించిన తర్వాతే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటారు. మూడు సంవత్సరాల పాటు ఢిల్లీ హైకోర్టులో పనిచేసిన తనను ఎందుకు బదిలీ చేశారో తెలుసుకోవాలని అనుకుంటారు. కానీ అదేమీ జరగలేదు' అని చెప్పింది. ఎలాంటి ఫిర్యాదు లేకుండా దశాబ్ద కాలం ఆయన సేవలు అందించారని, కాబట్టి ఆయన తన బదిలీకి కారణమేమిటో తెలుసుకొని ఉండాల్సిందని వ్యాఖ్యానించింది.

కుమార్తె, ప్రైవేటు కార్యదర్శి ఏం చేశారంటే...

సెలవులు గడిపేందుకు సత్పురా అటవీ ప్రాంతానికి వెళ్లిన జస్టిస్ వర్మ ప్రమాద సమాచారం తెలిసినా మార్చి 15వ తేదీ వరకూ తన బంగళాకు చేరుకోని విషయాన్ని కమిటీ ప్రస్తావించింది. ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ముఖ్య ప్రైవేటు కార్యదర్శి తనిఖీకి వచ్చినా వర్మ హాజరు కాలేదని తెలిపింది. మంటలు అదుపులోకి వచ్చాయని చెబుతూ జస్టిస్ వర్మ కుమార్తె అగ్నిమాపక సిబ్బందిని బంగళా లోపలికి రానీయలేదని చెప్పింది. గదిలో కాలిపోయిన నోట్ల కట్టలు ఉన్నాయన్న విషయాన్ని ఎవరికీ చెప్పవద్దని జస్టిస్ వర్మ ప్రైవేటు కార్యదర్శి రాజీందర్ సింగ్ కార్కీ అగ్నిమాపక సిబ్బందికి సూచించారని కమిటీ తెలియజేసింది. అగ్నిమాపక సిబ్బంది వెళ్లిపోయిన తర్వాత కర్కీ గదిని శుభ్రం చేయించారని మహమ్మద్ రహీల్ అనే సేవకుడు కమిటీకి చెప్పారు. విచారణ సమయంలో కర్కీ పరస్పర విరుద్ధమైన స్టేట్‌మెంట్లు ఇచ్చారు. విచారణ ప్రారంభం కాగానే మార్చి 15-25 తేదీల మధ్య సీసీటీవీలో నమోదైన దృశ్యాలను హార్డ్‌డిస్క్ నుండి తొలగించడంపై కమిటీ ఆశ్చర్యం వ్యక్తం చేసింది.

చినుకు రాలదు.. సాగు సాగదు..!

- వర్షాభావంతో మందకొడిగా సార్వా పనులు
- జులై నెలాఖరు వరకూ నాట్లు సాగే అవకాశం

ప్రజాశక్తి - కాళ్ల (పశ్చిమగోదావరి)

సార్వా సీజన్ ప్రారంభంలోనే రైతులను వర్షాభావ పరిస్థితులు వెంటాడుతున్నాయి. రుతుపవనాలు ముందుగా వచ్చినా వర్షాలు సరిగా కురవకపోవడంతో సార్వా సాగు పనులు మందకొడిగా సాగుతున్నాయి. జూన్ ఒకటో తేదీన కాల్వలకు నీరు వదిలారు. సాధారణంగా జూన్ నెలాఖరు నాటికే నారుమళ్లు ప్రక్రియ పూర్తి కావాల్సి ఉంది. అయితే వర్షాలు కురవకపోవడం, కాల్వలకు నీరు వదిలినా మరమ్మతులు, ఇతర పేర్లతో పూర్తిస్థాయిలో నీరు దిగువకు విడుదల చేయకపోవడంతో దుక్కులు సైతం చేయలేని పరిస్థితి ఏర్పడింది.

పశ్చిమగోదావరి జిల్లాలో రైతులు జులై మూడో వారంలోగా వరి నాట్లు పూర్తి చేయాలని వ్యవసాయాధికారులు రైతులకు సూచిస్తున్నారు. జూన్ చివరి నాటికి నారుమళ్ల ప్రక్రియ పూర్తి చేసి, జులై మూడో వారం నాటికి నాట్లు పూర్తి చేస్తే ఎటువంటి ఇబ్బందీ ఉండదని చెబుతున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో రెండు లక్షల ఎకరాల్లో, ఏలూరు జిల్లాలో లక్షా 50 వేల ఎకరాల్లో వరిసాగు చేయనున్నారు. ఈ మేరకు పశ్చిమలో 37,500 ఎకరాల్లో నారుమడులు వేయాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు కేవలం 1500 ఎకరాల్లోనే నారుమడుల ప్రక్రియ పూర్తయినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. సాగులో సన్న రకాలను ప్రోత్సహించేందుకు ఎంటియు 1262 రకం విత్తనాలను అన్ని మండలాల్లో దాదాపు 125 ఎకరాల్లో విత్తన పంటగా వేయడానికి అధికారులు కృషి చేస్తున్నారు. 50 శాతం సబ్సిడీపై ఈ విత్తనాలు అందిస్తున్నారు. వరిసాగులో నానో యూరియా వాడకాన్ని ప్రోత్సహించడానికి జిల్లావ్యాప్తంగా మూడు లక్షల ఎకరాలకు అవసరమైన నానో యూరియా, డిఎపి ప్రయివేటు మార్కెట్లో అందుబాటులో ఉంచారు.

నారుమడి కోసం ట్రాక్టర్‌తో దమ్ము చేస్తున్న రైతు

భూసారాన్ని బట్టి ఎరువులను వాడాలి

అధికంగా ఎరువుల వాడకాన్ని తగ్గించడానికి రైతులకు భూసార పరీక్షల కార్డులు అందిస్తున్నారు. ఫలితాల ఆధారంగా ఎరు వులు వినియోగించడం ద్వారా అధిక దిగుబడులకు అవకాశం ఉం టుంది. దీనిలో భాగంగా గతేడాది 16,205 మట్టి నమూనాలు సేక రించారు. ఈ ఏడాది 22,500 మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలకు తాడేపల్లిగూడెం ల్యాబ్‌కు పంపించారు. వ్యవ సాయ భూముల్లో నత్రజని, కార్బన్, జింకు తక్కువగా ఉన్నాయని గుర్తిం చారు. ఈ మేరకు రైతులకు భూసార పరీక్షలు కార్డులు అందించి వాటి ఆధారంగా ఎరువులు వాడకంపై అవగాహన కల్పిస్తున్నారు.

ముందస్తు నాట్లు మేలు

జడ్.వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయాధికారి, భీమవరం

సార్వా సాగులో వీలైనంత త్వరగా ముందస్తు నాట్లు వేయడం వల్ల మంచి దిగుబ డులు సాధించొచ్చు. ఇప్పటికే పంట కాల్వల్లో సమృద్ధిగా నీరు ఉంది. రైతుల త్వరిత గతిన నారుమడులు వేయాలి. ఇప్పటి వరకు 1500 ఎకరాల్లోనే నారుమడులు పూర్తయ్యాయి. విత్తనాలు, అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయి. జులై మూడో వారం నాటికి నాట్లు ప్రక్రియ పూర్తి చేస్తే నవంబర్, డిసెంబర్‌లలో సంభవించే తుఫాన్ల వల్ల ఎటువంటి ఇబ్బందీ ఉండదు.

భారత్-పాక్ యుద్ధం ఆపినా...

నోబెల్ శాంతి పురస్కారం ఇవ్వరు : ట్రంప్ సోత్కర్ష

వాషింగ్టన్ : భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధాన్ని ఆపినంత మాత్రాన తనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వరని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెప్పారు. సైనిక చర్చల ద్వారానే కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని, అమెరికా మధ్యవర్తిత్వం ప్రసక్తే లేదని రెండు రోజుల క్రితం ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేసినప్పటికీ ట్రంప్ పాతపాటే పాడారు. 2026 నోబెల్ శాంతి బహుమతికి పాకిస్తాన్ తనను నామినేట్ చేయడంపై ట్రంప్ తన సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో స్పందించారు. 'భారత్-పాకిస్తాన్ మధ్య యుద్ధాన్ని ఆపినందుకు నాకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వరు. నేను ఏం చేసినా ఆ బహుమతి నాకు రాదు' అని వ్యాఖ్యానించారు. తన చొరవ, దౌత్యంతో అనేక కీలకమైన శాంతి ప్రయత్నాలు ఫలించాయని ట్రంప్ చెప్పుకొచ్చారు. నేను, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో కలిసి రువాండా, కాంగో మధ్య ఒప్పందాన్ని కుదర్చడంతో యుద్ధం ఆగిపోయింది. రువాండా, కాంగో ప్రతినిధులు సోమవారం వాషింగ్టన్ వస్తారు. పత్రాలపై సంతకాలు చేస్తారు. ఇది ఆఫ్రికాకు... ప్రపంచానికే గొప్ప రోజు' అని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా, ఖతార్ మధ్యవర్తిత్వంతో ఒప్పందం కుదుర్చుకునేందుకు రువాండా, కాంగో అంగీకరించాయి. సెర్బియా, కొసావో మధ్య యుద్ధాన్ని ఆపినందుకు, ఈజిప్ట్-ఇథియోపియా మధ్య శాంతి నెలకొల్పినందుకు నోబెల్ రాదు. అబ్రహం ఒప్పందాలకూ నేనే కారణం' అని ట్రంప్ తెలిపారు. ఇజ్రాయిల్‌కు, అనేక అరబ్ దేశాలకు మధ్య సంబంధాలను సాధారణ స్థితికి తీసుకురావడానికి ట్రంప్ మొదటిసారి అధికారంలో ఉన్న సమయంలోనే అబ్రహం ఒప్పందాలు కుదిరాయి.

30 వరకు వ్యవసాయ డిప్లమో కోర్సులకు గడువు పెంపు

ప్రజాశక్తి - పెనుమంట్ర (పశ్చిమగోదావరి)

ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా నిర్వహించే వ్యవసాయ డిప్లమో కోర్సులకుగాను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొనుటకు గడువును ఈనెల 30వ తేదీ వరకూ పొడిగించినట్లుగా మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఎడిఆర్ డాక్టర్ టి.శ్రీనివాస్ ఇక్కడ తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు ఈనెల 16వ తేదీన ముగియాల్సిన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఈనెల 30వ తేదీ వరకూ పొడిగించినట్లుగా తెలిపారు. ఏ కారణం చేతనైనా ఇప్పటి వరకూ రిజిస్ట్రేషన్ చేసుకోనివారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ %ఎఎఒ.ఖఅస్త్రీఖబ.ఖఎ.అఅ% ను వీక్షించ వలసిందిగా కోరారు. స్థానికులు ఏవైనా సందేహాలుంటే ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం మార్టేరు లేదా వ్యవసాయ పాలిటెక్నిక్, మార్టేరు కార్యాలయ పనివేళల్లో వచ్చి సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో

నిర్మాత మహేశ్ జిరావాలా మృతి

అహ్మదాబాద్ : అహ్మదాబాద్‌లో ఈ నెల 12న జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో సినీ నిర్మాత మహేశ్ జిరావాలా (34) మరణించారు. డిఎన్ఎ మ్యాచింగ్ ద్వారా ఆయన ప్రమాదంలో చనిపోయినట్లు ధ్రువీకరించి, మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మహేశ్ జిరావాలా ద్విచక్ర వాహనంపై ఆ ప్రాంతం మీదుగా వెళు న్నప్పుడు... విమానం అహ్మదాబాద్‌లోని మేఘనినగర్ హాస్టల్ భవనంపై కూలిపోయిందని ఓ పోలీస్ అధికారి తెలిపారు. మహేశ్ మృతదేహాన్ని కుటుంబా నికి అందజేసినట్లు పేర్కొన్నారు. డిఎన్ఎ పరీక్షల్లో జిరావాలా విమాన ప్రమాదంలో మరణించినట్లు నిర్ధారణ అయ్యిందని.. ఆయన కుటుంబం ఆయన మృతిని నమ్మలేకపోయిందని తెలిపారు. సంఘటనా స్థలంలో పోలీసులు కాలిపోయిన స్కూటర్, సిసి టీవీ ఫుటేజీ తదితర ఆధారాలను సేకరించారని సెక్టార్- జాయింట్ సీపీ జైపాల్ సింగ్ రాథోడ్ చెప్పారు.

ది గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్ ఆఫీస్ : నెం. హెచ్.948, మ్యూజియం రోడ్, గవర్నర్‌పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520002. ఫోన్ : 0866-2433379, 2436365

స్వాధీనతా ప్రకటన (అనుబంధం - 4 - స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 8(1) క్రింద. సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద ఏర్పాటు కాబడినది. SARFAESI చట్టం 2002 క్రింద బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/రుణగ్రహీతల యొక్క న్యాయవారసులకు డిమాండు నోటీసు జారీచేసి సదరు నోటీసులో పేర్కొనబడిన మొత్తంతో పాటు చెల్లించు వరకు తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు మొదలగు వాటిని తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.రుణగ్రహీతలు దిగువ పేర్కొనబడిన మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఇందుమూలముగా ప్రత్యేకించి పైన పేర్కొనబడిన రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానికమునకు తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 9తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ పేర్కొనబడిన ఆస్తిన దిగువ సంతకందారు **లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నారు.** ప్రత్యేకించి పైన పేర్కొనబడిన రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదు మరియు ఆస్తులతో ఏవేని లావాదేవీలు జరిపితే లోన్ రీకాల్ డిమాండ్ నోటీసులో పేర్కొనబడిన మొత్తంతో పాటు తదుపరి వడ్డీలు, ఛార్జీలు మొదలగు వారి కొరకు బ్యాంకు యొక్క ఛార్జీకి లోబడి ఉండగలదు. హామీగల ఆస్తులు విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) నిబంధనలను రుణగ్రహీతల దృష్టికి తీసుకురావడం జరుగుచున్నది.

1	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత :** వీరవల్లి బాలాజీ S/o వెంకటేశ్వర రావు, **2. సహ రుణగ్రహీత:** వీరవల్లి రాధ W/o బాలాజీ. **డిమాండ్ నోటీసు తేదీ:** 01-10-2024. **బకాయి మొత్తం రూ.11,94,689/-** ది.30.09.2024 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **హనుమాన్‌జంక్షన్ బ్రాంచ్** నందలి **లోన్ నెం. 0006-30141-000065**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:-** ఆస్తి హోల్డర్: **వీరవల్లి బాలాజీ,** డోర్ నెం.11-17 (పాత డోర్ నెం.13-103), ఎదురుగా: వినాయక దేవాలయం, పెదపాడు, పెదపాడు మండలం, ఏలూరు జిల్లా -534437. అసెస్‌మెంట్ నం.1517. వట్లూర్ సబ్ రిజిస్ట్రీ కింద డాక్ నెం.2889/2016 మరియు MODT నెం.717/2021. R.S నెం.582/20 మరియు 582/21లో 100 చ.గజాల ఆస్తి (G+1) RCC భవనాన్ని కలిగి ఉంటుంది. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- రోడ్డు, దక్షిణం:- వీరవల్లి శ్రీనివాస్, పడమర:- రోడ్డు, ఉత్తరం:- సయ్యద్ సలీమ్. **స్వాధీనం చేసుకున్న తేదీ: 21-06-2025.**
2	**రుణగ్రహీతల వివరాలు: మరణించిన ప్రధాన రుణగ్రహీత కుటుంబ సభ్యులు : ఎలపర్తి జయకాంతరావు** S/o మార్క్ (లేట్) **2. భార్య :**ఎలపర్తి జయప్రద, 3. కుమారుడు: ఎలపర్తి సుధీర్ కుమార్. **డిమాండ్ నోటీసు తేదీ:** 20-11-2023. **బకాయి మొత్తం రూ.12,31,963/-** ది.31.10.2023 నాటికి తదుపర వడ్డీతో పాటు. **హనుమాన్ జంక్షన్ బ్రాంచ్** నందలి **లోన్ నెం. 06-2213-000329**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:-** ఆస్తి హోల్డర్: **ఎలపర్తి జయకాంతరావు (లేటు),** డోర్ నెం.1-53, వీరవల్లి